సాక్షి
మంచిర్యాల
శనివారం । 27 । మే । 2023



సాగు ఖర్చు తగ్గించుకోండిలా..

వ్యవసాయంలో పెట్టుబడిని తగ్గించుకోవచ్చు. సేంద్రియ ఎరువులు వినియోగించాలి. వేసవి దుక్కులతో లాభాలు ఉంటాయి. సొంత విత్త నోత్పత్తితో ప్రయోజనం ఉంటుంది. 10లో▸



మరమ్మతు పూర్తయ్యేనా..?

లక్సెట్టిపేటలోని ప్రభుత్వ ఆస్పత్రి పనులు నత్తనడ కన సాగుతున్నాయి. మరోవైపు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆస్పత్రిలో అసౌకర్యాలతో రోగు లు ఇబ్బందులు పడుతున్నారు. 11లో▸



గరిష్టం/కనిష్టం
41.0 /28.0

వాతావరణం

ఆకాశం ప్రకాశవంతంగా ఉంటుంది. రాత్రివేళ మేఘావృతమై ఉంటుంది. వాయువ్యం దిశగా వడగాలులు వీస్తాయి. ఉక్కపోతగా ఉంటుంది.

న్యూస్‌రీల్

గాంధారి వనంలో శిల్పారామం ఏర్పాటు



టూరిజం ఎండీతో చర్చిస్తున్న విప్ సుమన్

రామకృష్ణాపూర్: క్యాతనపల్లి మున్సిపాలిటీ ప రిధి బొక్కలగుట్ట గాంధారివనంలో శిల్పారా మం ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలంగాణ టూరిజం కార్పొరే షన్ ఎండీ మనోహర్‌తో గురువారం రాత్రి చ ర్చలు జరిపారు. కొన్ని నెలలుగా విప్ సుమన్ శిల్పారామం ఏర్పాటుకు ఆసక్తి చూపుతూ అం దుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించా రు. ఎక్కడా లేని విధంగా గాంధారివనానికి దా దాపు 350 ఎకరాల సువిశాలమైన స్థలం ఉం ది. మంచిర్యాల–నాగ్‌పూర్ హైవేకు ఆనుకుని ఉన్న గాంధారి వనంలో కొన్ని ఎకరాల్లో శిల్పా రామం ఏర్పాటు చేస్తే పర్యాటక కేంద్రంగా మా రుతుందని విప్ భావిస్తున్నారు. కేసీఆర్ అర్బన్ పార్కు పేరిట ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని యోచిస్తున్నారు. ఇందుకు గాను రూ.10 కోట్ల వరకు నిధులు అ వసరమని అంచనాకు వచ్చినట్లు సమాచారం.

చింతపల్లి బీట్ అధికారి సస్పెన్షన్

దండేపల్లి: మండలంలోని చింతపల్లి బీట్ అధి కారి నజీముద్దీన్‌ను సస్పెండ్ చేస్తూ డీఎఫ్‌వో శివఆశిష్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మే రకు తాళ్లపేట ఎఫ్‌ఆర్వో రత్నాకర్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చింతపల్లి అటవీ చెక్ పోస్టు వద్ద విధులు నిర్వర్తించే క్రమంలో నిర్ల క్ష్యం వహించినందుకు సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

వైద్యశాఖలో 34మంది క్రమబద్ధీకరణ



ఉత్తర్వులతో డీఎంహెచ్‌వో, సిబ్బంది

మంచిర్యాలటౌన్: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు సర్వీసు ఉద్యోగులను క్రమబద్ధీక రించారు. ఈ మేరకు ఉత్తర్వులను శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుబ్బారాయుడు అందజేశారు. 25 మంది మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, 8 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 1 ఫార్మాసిస్టు కాంట్రాక్టు సర్వీస్ ఉద్యోగులకు క్రమబద్ధీకరించారు. ఈ సంద ర్భంగా ఉద్యోగులు కార్యాలయం ఎదుట సం బరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ విశ్వాస్‌రెడ్డి, సీనియర్ అసి స్టెంట్ శాంతి, ప్రణవ్, హారిక, డెమో బుక్క వెం కటేశ్వర్, వెంకట్, సునిల్ పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న నాగయ్య

చెన్నూర్‌రూరల్: నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇ వ్వాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి. నాగయ్య అన్నారు. మండలంలోని బావురావు పేట గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాల కోసం భూపోరాటాన్ని శుక్రవారం సీపీ ఎం రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి వీరయ్యతో కలిసి సం దర్శించారు. వారికి మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావే శంలో నాగయ్య మాట్లాడారు. భూపోరాటం సాగిస్తున్న వారికి ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నెల రోజులుగా భూ పోరాటం చేస్తున్న నిరుపేద మహిళలను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు బెదిరింపులకు గురి చేశారని అన్నారు. వీరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి పట్టాలు అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, నాయకులు దాసరి రాజేశ్వరి, గోమాస ప్రకాష్, అశోక్, చం దు, రమణ, రంజిత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు ముహూర్తం ఖరారు



కొత్త కలెక్టరేట్



2018 ఫిబ్రవరి 27న కలెక్టరేట్ పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్

- వచ్చే నెల 9న ప్రారంభించనున్న కేసీఆర్
- ఖరారైన ముఖ్యమంత్రి జిల్లా పర్యటన
- రాష్ట్ర అవతరణ వేడుకల్లోనే ఆరంభం

సాక్షి ప్రతినిధి, మంచిర్యాల: కొత్త కలెక్టరేట్ ప్రారం భోత్సవానికి ముహూర్తం ఖరారైంది. వచ్చే నెల 9న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభం కానుంది. అదే రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లోనే నూతన జిల్లా అధికారుల స మీకృత భవన సముదాయం జిల్లా ప్రజలకు అందు బాటులోకి రానుంది. రాష్ట్ర ప్రభుత్వ వేడుకల షె డ్యూల్ ప్రకారం ఆ రోజున 'సంక్షేమ సంబురాలు' జ రగనున్నాయి. రాష్ట్రంలో నాలుగు జిల్లాలు నిర్మల్, నాగర్‌కర్నూల్, మంచిర్యాల, గద్వాల కొత్త కలెక్టరే ట్లు ప్రారంభించనున్నారు. ఈ అవతరణ వేడుకల్లోనే నూతన కలెక్టరేట్లు అందుబాటులోకి రానున్నాయి. ఐదేళ్ల క్రితం సీఎం కేసీఆర్ చేతుల మీదుగానే కొత్త కలెక్టరేట్ శంకుస్థాపన జరిగింది. ఇన్నాళ్లకు పనులు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధమైంది.

పర్యటనకు ఏర్పాట్లు

గత రెండు నెలలుగా సీఎం పర్యటనలో జాప్యం జరుగుతూ వస్తోంది. ప్రధానంగా కొత్త కలెక్టరేట్ పనులు పూర్తికాకపోవడంతోనే ఆలస్యమైంది. వచ్చే నెలలోనే ప్రారంభోత్సవం చేయించాలనే తలంపుతో వేగంగా మిగిలిన పనులు పూర్తి చేయించారు. ప్రస్తుతం కలెక్టరేట్ భవన సముదాయం సిద్ధం కావ డంతో సీఎం పర్యటన ఖరారైంది. దీంతో అధికారు లు, స్థానిక ఎమ్మెల్యేలు ఏర్పాట్లు చేస్తున్నారు. తమ నియోజకవర్గ పరిధిలో జరిగే అభివృద్ధి పనుల శంకు స్థాపనలతోపాటు ప్రారంభోత్సవాలు, అభివృద్ధి ప నులు పూర్తి చేయిస్తున్నారు. జిల్లా కేంద్రం, నస్పూర్‌ లో చేపట్టిన సెంట్రల్ లైట్లు, డివైడింగ్ పనులు, రో డ్డు పనులు పూర్తి చేయాల్సి ఉంది. జిల్లా కేంద్రంలో ని జంక్షన్లు, రోడ్లు పర్యటనకు అనుగుణంగా పూర్తి చేయాల్సి ఉంది. ఈ క్రమంలో పెండింగ్ పనులను ఈ రెండు వారాల్లో వేగంగా పూర్తి చేసేందుకు చర్య లు చేపట్టారు.

భారీ బహిరంగ సభ

సీఎం పర్యటనలో జిల్లా కేంద్రం సమీపం నస్పూర్ పరిధిలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇప్పటి నుంచే ఆ పార్టీ శ్రేణులు పనుల్లో నిమగ్నమయ్యారు. ఐదేళ్ల తర్వాత సీఎం జిల్లాకు వస్తున్నారు. 2018 ఫిబ్రవరి 27న శ్రీరాంపూర్‌లో నిర్వహించిన సింగరేణీయుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నారు. ఆ తర్వాత మళ్లీ రాలేదు. ఈ నేప థ్యంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ బలం చూపిం చేలా ప్రజాప్రతినిధులు, నాయకులు, జన సమీకర ణ చేసేందుకు సన్నద్ధం అయ్యారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు సీఎం పర్యటన జరుగుతున్న నేప థ్యంలో జిల్లాలో తమ నియోజకవర్గాల్లో తమ పట్టును చూపించేందుకు ప్రజాప్రతినిధులు, నాయ కులు ఇదో అవకాశంగా మలుచుకోనున్నారు.

సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

- నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం
- నస్పూర్ నిర్మించిన బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవం
- మంచిర్యాల–అంతర్గాం మధ్య నిర్మించ నున్న గోదావరి బ్రిడ్జి పనులకు శంకు స్థాపన
- మందమర్రిలో సుమారు రూ.500 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- హాజీపూర్ మండలం గుడిపేటలో మెడి కల్, నర్సింగ్ కాలేజీల భవనాల పను లకు శంకుస్థాపన
- రూ.1658కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చెన్నూరు నియోజవర్గానికి సాగు నీరందించేందుకు రూ.1658 కోట్లతో చెన్నూరు ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన

గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం

- కేసుల నమోదులో కఠిన వైఖరి
- పోలీస్ అధికారులకు ప్రత్యేక శిక్షణ



ఈ నెల 3న గంజాయి కొనుగోలుకు జమ్మికుంట నుంచి వచ్చి పోలీసులకు పట్టుబడిన యువకులు

మంచిర్యాలక్రైం: రామగుండం పోలీసు కమిషన రేట్ పరిధిలో గంజాయి, డ్రగ్స్ అమ్మకాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గం జాయి సాగు, అక్రమ రవాణా, విక్రయాలపై నిఘా పెంచారు. ఆయా పోలీసుస్టేషన్ల పరిధిలోని ఎక్సైజ్ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలకు రంగం సిద్ధం చేస్తున్నారు. కిరాణ దుకాణాలు, పాన్ డబ్బాలపై దాడులు, అనుమా నిత ప్రాంతాల్లో, ఇదివరకు గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు చేపట్టిన కేసుల్లో పట్టుబడిన వారిపై నిఘా కట్టుదిట్టం చేశారు. గంజాయి, డ్రగ్స్ కేసుల్లో కఠిన చర్యలపై పోలీసు కమిషనర్ రెమా రాజేశ్వరి ప్రత్యేక దృష్టి సారించారు. దీం తో గంజాయి ఎక్కడి నుంచి సరఫరా అవుతోం ది, సూత్రధారులు ఎవరు అనే కోణంలో పోలీసు లు ఆరా తీస్తున్నారు.

క్షేత్రస్థాయిలో ప్రత్యేక శిక్షణ

డ్రగ్స్, గంజాయి రవాణా, విక్రయాలు అరికట్టేం దుకు పోలీస్ స్టేషన్లలో ఎన్డీపీఎస్ చట్టంలోని సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారు. కేసులు ఎక్కువగా వీగిపోతుండడంతో అన్ని జిల్లాలోని కానిస్టేబుళ్లను ఎంపిక చేసి గత ఏడాది నవంబర్ లో మూడు రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణకు పోలీసు కమిషనరేట్ పరిధిలోని మం చిర్యాల, పెద్దపల్లి జిల్లాల నుంచి ఒక్కో కానిస్టేబు ల్ హాజరయ్యారు. ఎన్డీపీఎస్ యాక్టుపై పట్టు పెంచుకునేందుకు, కేసుల నమోదు, ఆధారాల సేకరణ, వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలించే విధానంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఎస్సై స్థాయి అధికారి, కానిస్టేబుళ్లను ఎంపిక చేసి అవ గాహన కల్పించారు. కాగా, ప్రతీ పోలీస్‌స్టేషన్‌కు డ్రగ్స్ టెస్టింగ్ కిట్స్ అందించాల్సి ఉంది.

పరిమాణాన్ని బట్టి కేసు

గంజాయి, డ్రగ్స్ కేసులను ఎన్డీపీఎస్ యాక్టు కింద నమోదు చేస్తారు. పట్టు బడిన గంజాయి పరి మాణాన్ని బట్టి సెక్షన్లు నమోదు చేస్తారు. వీటి ఆ ధారం గానే శిక్ష ఖరారవుతుంది. కిలో గంజాయి దొరికితే దొరికిన వ్యక్తిపై 20(బీ)(జీజీ)(ఎ). కిలో నుంచి 19.9 కిలో గంజాయి లభిస్తే సెక్షన్ 20(బీ) (జీజీ)(ఆ) సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారు. ఈ చట్టం నిబంధనలను అనుసరిస్తే నిందితులకు కచ్చితంగా శిక్షలు పడుతాయి. గంజాయి వినియోగించే వారిని గుర్తించే విధానం, సాంకేతిక ఆధారాల సేకరణపై శిక్షణ నేప థ్యంలో సెక్షన్లను బట్టి కేసు తీవ్రత పెరు గుతుంది.

ఎవరినీ ఉపేక్షించేది లేదు..



మాదక ద్రవ్యాల కేసుల్లో ఎవరినీ ఉపేక్షించేది లేదు. గుడుంబా, కలప స్మగ్లింగ్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల కేసుల్లో కఠినంగా వ్యవహ రిస్తాం. ఇప్పటివరకు పట్టుబడిన వారిలో ఎక్కువమంది విద్యార్థులే ఉన్నారు. వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇస్తున్నాం. అయి నా మారని పక్షంలో కేసులు నమోదు చేస్తున్నాం. కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే డ్రగ్స్ వ్యాపారం చేసే ఎనిమిది మందిపై పీడీ యాక్ట్ నమోదు చేశాం.

– రెమా రాజేశ్వరి, రామగుండం పోలీస్ కమిషనర్

వరద ముంపుపై చర్యలేవి..?



మంచిర్యాలలోని రాముని చెరువు మత్తడి కాలువను ఆక్రమించి నిర్మించిన గోడ

కొత్త కట్టడాలకు అనుమతులు లేవు

చెరువు శిఖం, వాగులను ఆనుకుని కొత్తగా నిర్మించే వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వడం లేదు. గతంలో లేఔట్ అనుమతులు తీసుకున్న వారికి, ఇళ్ల నిర్మాణాలకు అనుమ తుల విషయంలో తమకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వవద్దని రాలేదు. కాలువలు, వాగులను కబ్జా చేస్తున్న వాటిపై ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటారు. మున్సిపల్ పరంగా అక్రమ నిర్మాణాలకు ఎలాంటి అనుమతులను ఇవ్వడం లేదు.

– సత్యనారాయణ, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్

- గత ఏడాది పట్టణాన్ని ముంచెత్తిన నీరు
- వాగులు, కాలువలను ఆనుకుని నిర్మాణాలు
- కఠిన చర్యలు చేపట్టని అధికారులు



గత ఏడాది వరదలకు నీట మునిగిన పలు కాలనీలు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రం మంచిర్యాలలో గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు పలు కాలనీలు నీట మునిగాయి. రాళ్లవాగు, తోళ్లవాగు, రామునిచెరువు మత్తడికాలువ, పోచమ్మ చెరువు మత్తడి కాలువలు ఆక్రమణకు గురి కావడంతో సమీపంలోని కాలనీలు మొత్తం వరద నీటిలో మునిగి రూ.లక్షల నష్టాన్ని మిగిల్చాయి. వరద ముంపు ప్రాంతాల్లో ఇళ్ల నిర్మా ణాలకు అనుమతి ఇవ్వొద్దని పురపాలక శాఖ మం త్రి కేటీఆర్ ఆదేశించినా మంచిర్యాల మున్సిపాల్టీలో యథేచ్ఛగా లోలెవల్ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలు సాగుతున్నాయి. రాళ్లవాగు, తోళ్లవాగుతోపాటు మ త్తడి కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతు న్నా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం లే దు. గతేడాది వరదల్లో మునిగిన ప్రాంతంలోనే లే ఔట్లు ఏర్పాటు చేసి ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నా రు. మరికొద్ది రోజుల్లోనే వర్షాకాలం నేపథ్యంలో మరోసారి ముంపునకు గురి కాకుండా చర్యలు తీసు కోవడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. రెండేళ్ల క్రితం రాళ్లవాగు ఉప్పొంగి ఎన్టీఆర్‌నగర్ కా లనీ, రాంనగర్ వరకు వరద నీరు చేరి ఇళ్లన్నీ ము నిగిపోయాయి. అప్పుడే మున్సిపల్ అధికారులు మే ల్కొని ఉంటే గత ఏడాది కొంతమేరకైనా నష్టాన్ని త గ్గించే అవకాశం ఉండేది. కానీ గత ఏడాది భారీ వర్షా లకు ఎన్టీఆర్‌నగర్ కాలనీ, రాంనగర్ కాలనీ, పద్మశా లినగర్, ఆదిత్య ఎన్‌క్లేవ్, రెడ్డి కాలనీ, పాతమం చిర్యాల, ఎల్‌ఐసీ కాలనీ, గర్మిళ్ల ప్రాంతంలోని ఇళ్లు వరదలో మునిగాయి. గోదావరి ఒడ్డున నిర్మించిన మాతాశిశు ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్) సైతం వర ద నీటిలో మునిగింది. వరద నుంచి ఎంసీహెచ్‌ను కాపాడేందుకు ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభించి మధ్యలోనే నిలిపివేశారు. ఈసారి వరదలు వస్తే మరోసారి మునిగే అవకాశం ఉంది. తోళ్లవాగును ఆనుకుని ఉన్న సాయికుంట, శ్రీశ్రీనగర్, నస్పూరు లోని పలు కాలనీలు వరదల్లో చిక్కుకున్నాయి.

అక్రమాలను అడ్డుకుంటేనే..

రాళ్లవాగు, తోళ్లవాగు, రాముని చెరువు మత్తడి కా లువ, పోచమ్మ చెరువు మత్తడి కాలువను ఆనుకు ని పలు నిర్మాణాలు చేపడుతున్నారు. మున్సిపాలి టీ నుంచి అనుమతి తీసుకుని యథేచ్ఛగా సాగిస్తు న్నారు. గత ఏడాది వరదల్లో మునిగిన లోతట్టు ప్రాంతాల్లో నిర్మాణాలకు అనుమతి ఇవ్వొద్దని ఆదే శాలున్నా.. అనుమతితోపాటు ఏకంగా వెంచర్లకు అనుమతి ఇస్తున్నారు. పాతమంచిర్యాలలోని జా తీయ రహదారికి ఆనుకుని ఉండి, రాళ్లవాగుకు ద గ్గరగా ఏర్పాటు చేసిన ఓ వెంచర్ గత ఏడాది వర ద నీటిలో మునిగింది. అక్కడే లేఔట్ కోసం దర ఖాస్తు చేసుకుని ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారు. లేఔ ట్ అనుమతి ఇచ్చే సమయంలో వరదలో ముని గినట్లు తెలిసినా అనుమతి ఇవ్వడంతో మరోసారి వరదలు వస్తే మునిగిపోయే అవకాశం ఉంది. రాళ్ల వాగు, తోళ్లవాగును అధికార పార్టీకి చెందిన వారే దర్జాగా కబ్జా చేస్తున్నా అధికారులు చూసీ చూడన ట్లుగా వ్యవహరిస్తున్నారు. గత ఏడాది వరదలతో నష్టపోయిన కాలనీల్లో మరోసారి వరదలు రాకుం డా చర్యలు తీసుకోవాలన్న సంగతే మరిచినట్లు న్నారు. ఈ ఏడాది భారీ వర్షాలు కురిస్తే ఆయా కాలనీలు మరోసారి వరదల్లో చిక్కుకునే పరిస్థితి ఉంది. రామునిచెరువు మత్తడి కాలువపై ఇటీవలే నిర్మాణాలు చేపట్టినా మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదు. రాముని చెరువు కబ్జాకు పలువు రు ప్రయత్నిస్తుండగా, గురువారం జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారు లు పరిశీలించి వెళ్లారే గానీ చర్యలు తీసుకోలేదు. వాగులు, చెరువులు, కాలువల కబ్జాలను నిలువరి స్తేనే భవిష్యత్‌లో వరద నుంచి మంచిర్యాల పట్టణ కాలనీలను రక్షించే అవకాశం ఉంటుంది. రాళ్లవా గు, తోళ్లవాగుల నుంచి వరద ముంపు లేకుండా చే సేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం ము న్సిపల్ నుంచి ప్రతిపాదనలు పంపినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

విశ్వనాథ ఆలయ పాలకవర్గం లేనట్లే..!

- ఈసారి రెనోవేషన్ కమిటీతోనే..
- 14 మంది సభ్యుల నియామకం..?

మంచిర్యాలఅర్బన్: జిల్లా కేంద్రం మంచిర్యాలలోని విశ్వనాథ ఆలయ రెనోవేషన్ కమిటీ దాదాపు ఖరారైంది. ఆలయ చైర్మన్ లేని రెనోవేషన్ కమిటీలో 14 మందిని నియమించినట్లు తెలుస్తోంది. కీలక మైన పాలకమండలికి బదులుగా నిర్ణయాధికారాలు లేని రెనోవేషన్ కమిటీలో కూడా ఆశావాహుల నుం చి పోటీ నెలకొనడంతో జాబితాపై అత్యంత గోప్యత ప్రదర్శించారు. ఇంకా నూతనంగా నియమించే సభ్యుల నేరారోపణ నిర్ధారణ(ఎన్‌వోసీ)కు పోలీస్ రిపోర్టు సమర్పించాల్సి ఉంది. అన్ని పూర్తయితే పది రోజుల్లో కమిటీ వెల్లడించే అవకాశం లేకపోలేదు. రూ.25లక్షలకు పైగా ఆదాయం ఉన్నా ఆలయాల పాలకవర్గ మండలిపై కోర్టులో పెండింగ్‌లో ఉంది. దీంతో అప్పటి నుంచి రెనోవేషన్ కమిటీతో సరిపు చ్చుతున్నారు. శుక్రవారం కమిటీలో 14 మందిలో కొన్ని పేర్లు బయటకు రావడంతో మిగిలిన వారి వివరాల కోసం ఆశావాహులు ఆరా తీసే పనిలో నిమగ్నమయ్యారు. రెనోవేషన్ కమిటీలో తప్పకుం డా చోటు దక్కుతుందని భావించినప్పటికీ పేరు లేక పోవడంతో ఒకరిద్దరూ అలకబూనారు. తమకు ఇచ్చినట్లే ఇచ్చి జాబితాలో చేర్చకపోవటంపై సన్నిహితుల వద్ద వాపోతున్నట్లు తెలుస్తోంది. తుది జాబితా ప్రకటించినప్పటి నుంచి కమిటీ సభ్యుల కాలపరిమితి ఏడాదిపాటు ఉంటుందని ఓ అధికారి తెలిపారు.

పాలిసెట్‌లో విద్యార్థుల ప్రతిభ



రేగొండ అక్షిత్‌ను సన్మానిస్తున్న స్థానికులు



హాసిని



అభిషేక్



అడగొప్పుల సన్నిత్



సిరికుందన

మంచిర్యాలఅర్బన్: పాలిసెట్‌లో జిల్లా విద్యార్థులు పలువురు ప్రతిభ కనబర్చారు. శుక్రవారం వెలువ డిన ఫలితాల్లో ర్యాంకులు సాధించారు. మంచిర్యాల పట్టణంలోని హమాలీవాడకు చెందిన రేగొండ లచ్చన్న, అనిత దంపతుల కుమారుడు అక్షిత్ ఎంపీ సీ స్ట్రీమ్‌లో రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు సాధిం చాడు. లచ్చన్న చిరువ్యాపారం చేస్తూ కుమారుడిని చదివిస్తున్నాడు. స్థానిక ట్రినిటీ హైస్కూల్‌లో పదో తరగతి పూర్తి చేశాడు. అక్షిత్‌ను పాఠశాల కరస్పాండెం ట్ బ్రిజకురువిల్లా, కౌన్సిలర్ శ్రీరాముల సుజాతమ ల్లేశ్ అభినందించారు. సున్నబట్టి వాడకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు తుమ్మల దామోదర్‌రెడ్డి, సునితారెడ్డి దంపతుల కూతురు హాసిని 61వ ర్యాం కు సాధించింది. జిల్లా స్థాయిలో టాప్–3లో నిలిచిం ది. స్థానిక మిమ్స్ హైస్కూల్‌లో పదో తరగతి వరకు అభ్యసించింది.

దండేపల్లి: మండలంలోని గూడెంకు చెందిన తుమ్మ అభిషేక్ రాష్ట్ర స్థాయిలో 90వ ర్యాంకు సాధించాడు. పదో తరగతి వరకు లక్సెట్టిపేటలోని ఓ ప్రైవేటు పా ఠశాలలో చదివి 9.7 జీపీఏ సాధించాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించడమే తనలక్ష్యమని పేర్కొన్నాడు.

బెల్లంపల్లి: పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన అడగొప్పుల సన్నిత్ ఎంబైపీసీ స్ట్రీమ్‌లో జిల్లా స్థాయి లో 23వ ర్యాంకు సాధించాడు. ఎంపీసీ స్ట్రీమ్‌లో 126వ ర్యాంకు సాధించాడు.

కాసిపేట: బెల్లంపల్లి మండలం సోమగూడెంకు చెం దిన గుజ్జుల సిరికుందన జిల్లా స్థాయిలో రెండో ర్యాంకు సాధించింది. పదో తరగతిలో 10జీపీఏ, టీఎస్‌ఆర్‌జేసీ ప్రవేశ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించింది. తండ్రి రాజేంద్రప్ర సాద్ బెల్లంపల్లి ఏఆర్ కానిస్టేబుల్‌గా పని చేస్తు న్నాడు. డాక్టర్ కావడమే తన లక్ష్యమని సిరికుందన తెలిపింది.

లారీల కోసం రోడ్లపై ఆర్డీఓ, డీటీఓ

మంచిర్యాలరూరల్(హాజీపూర్): రైతుల కోసం అధి కారులు ఆపసోపాలు పడుతున్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మిల్లులకు లారీలను సమకూ ర్చడంలో ఆర్డీఓ వేణు, డీటీఓ కిష్టయ్య శుక్రవారం రోడ్లపైకి వచ్చారు. రైల్వే వ్యాగన్ల ద్వారా యూరియా రావడంతో చాలా లారీలు యూరియా తరలింపులో ఉన్నాయి. ఖాళీగా వస్తున్న లారీలను ఆపుతున్న క్రమంలో యూరియా లారీలు అని చెప్పి జారుకుం టున్నాయి. మిల్లుల నుంచి గోదాముకు ధాన్యం తర లించి వస్తున్న లారీలు కూడా బిజీగా ఉండడంతో అందుబాటులోకి తీసుకురావడంలో అధికారులు కష్టాలు పడుతున్నారు. అన్‌లోడ్ వెంటనే చేసేలా చూస్తే లారీలు వెంటనే ఏర్పాటు చేస్తామని యజ మానులు చెబుతున్నారు. అందరి నిర్ణయం మేరకు రైతుల ధాన్యం తరలింపునకు లారీలు ఏర్పాటు చేస్తామని ఆర్డీఓ, డీటీఓ హామీ ఇచ్చారు.



వేంపల్లిలో జాతీయ రహదారిపై రైతులకు లారీలను సమకూరుస్తున్న ఆర్డీఓ వేణు, డీటీఓ కిష్టయ్య

వైద్యశిబిరం పరిశీలన

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపల్లి గ్రామం లో అంగ్రాజ్‌పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించి న వైద్య శిబిరాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ సుబ్బ రాయుడు శుక్రవారం సందర్శించారు. గ్రామంలో తాగునీటిని పరిశీలించారు. 39 మందికి వైద్య పరీక్ష లు నిర్వహించగా, ఏడుగురికి జ్వరం ఉ న్నట్లు నిర్ధా రించారు. నలుగురిని ఎల్లక్కపేటలోని ఆస్పత్రికి పంపించారు. తహసీల్దార్ శ్రీనివాస్‌దేశ్‌పాండే, అం గ్రాజ్‌పల్లి పీహెచ్‌సీ వైద్యుడు ముస్తఫా, ఎపిడమాల జిస్ట్ సుమన్, హెచ్ఈవోలు పాల్గొన్నారు.

అనుమానిత వ్యక్తుల సమాచారం ఇవ్వాలి

దండేపల్లి: అనుమానిత వ్యక్తుల సమాచారం పోలీ సులకు అందించాలని మంచిర్యాల ఏసీపీ తిరుప తిరెడ్డి అన్నారు. మండలంలోని తానిమడుగులో శుక్రవారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ కా ర్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని తెలిపారు. ఈ కార్య క్రమంలో లక్సెట్టిపేట సీఐ కృష్ణారెడ్డి, దండేపల్లి, జన్నారం, లక్సెట్టిపేట ఎస్సైలు ప్రసాద్, సతీష్, లక్ష్మ ణ్, సిబ్బంది పాల్గొన్నారు.



తానిమడుగులో ప్రజలతో మాట్లాడుతున్న ఏసీపీ

క్లుప్తంగా

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత



బాధితుడికి సెల్‌ఫోన్ ఇస్తున్న ఎస్సై ప్రసాద్

దండేపల్లి: జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్‌కు చెందిన గాజుల దత్తయ్య ఈనెల 4న దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామానికి వ్యక్తిగత పనిపై వచ్చాడు. ఈ సమయంలో అతడి సెల్‌ఫోన్ పోయింది. అదేరోజు అతడు దండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేయగా మొబైల్ మేదరిపేట సమీపంలో దొరికింది. బాధితుడికి శుక్రవారం సెల్‌ఫోన్ అందించినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సెల్‌ఫోన్ పోయినా, చోరీకి గురైనా పూర్తి వివరాలు తమకు అందిస్తే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు అందజేస్తామని చెప్పారు.

కల్వర్టు కూలి దిగబడిన వ్యాన్



కల్వర్టుపై నిలిచిన వ్యాన్

భీమారం: మండల కేంద్రంలోని హైస్కూల్‌కు వెళ్లే రహదారిపై ముదుగు కాలువపై నిర్మించిన కల్వర్టు కూలి అందులో వ్యాన్ దిగబడిపోయింది. మంచిర్యాల–చెన్నూరు జాతీయరహదారిలో భీమారం వద్ద రెండు వరుసల రహదారిని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో భాగంగా బస్టాండ్‌వద్ద హైస్కూల్ రోడ్డులో పాత కల్వర్టును తొలగించి కొత్తదానిని నిర్మించారు. నాలుగురోజుల క్రితం నిర్మించిన కల్వర్టు స్లాబ్‌కు వాటర్ క్యూరింగ్ సరిగా చేయక ముందే రాకపోకలకు అనుమతించారు. దీంతో శుక్రవారం సిమెంట్ బస్తాలతో వచ్చిన వ్యాన్ కల్వర్టు పైనుంచి వెళ్తుండగా స్లాబ్ కూలి పోయిందని స్థానికులు తెలిపారు. దీంతో కల్వర్టులోకి వ్యాన్ టైర్లు దిగబడి రాకపోకలకు అంతరాయమేర్పడింది.

డ్యూటీలు సక్రమంగా చేయాలి



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఏజెంట్ రాముడు

శ్రీరాంపూర్: డ్యూటీలు సక్రమంగా చేయాలని ఆర్కే 7 గ్రూప్ ఏజెంట్ ఎం.రాముడు సూచించారు. శుక్రవారం గనిపై గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రతీ ఉద్యోగి అంకితభావంతో పని చేయాలన్నారు. నిర్ణీత మస్టర్లు లేకుంటే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారని, గైర్హాజరు ఏళ్లకొద్దీ కొనసాగితే డిస్మిస్ చేస్తారని హెచ్చరించారు. అనంతరం గని మేనేజర్ సాయిప్రసాద్ కౌన్సెలింగ్ కొనసాగించారు. డీజీఎం ఐఈడీ చిరంజీవి, గ్రూప్ ఆఫీసర్ ప్రకాశ్‌రావు, టీబీజీకేఎస్ పిట్ సెక్రటరీ వెంకటి ఉన్నారు.



సాగు ఖర్చు తగ్గించుకోండిలా..

- 'సేంద్రియ' వినియోగం తప్పనిసరి
- వేసవి దుక్కులతో లాభాలనేకం
- సొంత విత్తనోత్పత్తితో ప్రయోజనం
- వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శ్రీధర్‌చౌహాన్

మంచిర్యాలఅగ్రికల్చర్: ఇపుడు వ్యవసాయం అంటేనే రైతు ఆమడదూరం పారిపోయే దుస్థితి దాపురించింది. ఇందుకు కారణం సాగు ఖర్చులు ఏటేటా పెరిగిపోవడమే. అంతేకాదు.. సాగు పనులకు సకాలంలో కూలీలు దొరకని పరిస్థితి ఉంది. ఒకవేళ దొరికినా పెరిగిన కూలి రేట్లు.. నకిలీ విత్తనాల బెడద.. పంటకాలంలో చీడపీడలు తదితర సమస్యలు అన్నదాతలను బెంబేలెత్తిస్తున్నాయి. మరోవైపు ఆకాశాన్ని అంటుతున్న ఎరువులు, పురుగు మందుల ధరలు ఆర్థికంగా కుంగదీస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాబోయే వానాకాలం సీజన్‌లో తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు పొందేందుకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శ్రీధర్‌చౌహాన్ పలు సూచనలు చేశారు. ఖరీఫ్ మొదలవుతున్నందున వరి సాగు చేసే రైతులు నాట్లకు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ పద్ధతితో పెట్టుబడి, శ్రమ తక్కువగా ఉంటుందని తెలిపారు. ముందుగా దిగుబడి వస్తుందని, నాణ్యతతో ఉంటుందని పేర్కొన్నారు. ఆయన చేసిన మరిన్ని సూచనలు..

సొంతంగా విత్తనోత్పత్తి చేసుకుంటే..

ఏ పంట సాగుచేసినా రైతులు సాధారణంగా విత్తనాల కోసం ప్రైవేట్ కంపెనీలపై ఆధారపడుతుంటారు. అలా కాకుండా రైతులే సొంతంగా విత్తనాలను ఉత్పత్తి చేసుకుంటే ఖర్చు బాగా తగ్గుతుంది. ప్రతీ రైతు తనకు కావాల్సిన వరి విత్తనాల కోసం పొలంలో 10నుంచి 20 సెంట్ల విస్తీర్ణాన్ని కేటాయించుకోవాలి. అక్కడ పిలక, గొలుసు, గింజపాలు పోసుకునే దశల్లో కలుపు మొక్కలను గుర్తించి ఏరివేయాలి. ఇలా అన్ని జాగ్రత్తలు తీసుకుంటే నాణ్యమైన విత్తనాన్ని రైతే సొంతగా ఉత్పత్తి చేసుకోవచ్చు. విత్తనోత్పత్తి కోసం కేటాయించి స్థలం నుంచి పంటను కోయాలి. ఇతర రకాల విత్తనాలు కలవకుండా నూర్పిడి చేసి బాగా ఎండ బెట్టి నిల్వ చేసుకోవాలి. లేదా.. అధిక దిగుబడి ఇచ్చే మేలైన విత్తనాలు కావాలంటే గుర్తింపు పొందిన విత్తనాభివృద్ధి సంస్థల నుంచి సేకరించాలి.

విత్తనశుద్ధి తప్పనిసరి

చీడపీడల్ని తట్టుకునే రకాల్ని సాగు చేయడం మంచిది. దీంతో పురుగులు, తెగుళ్ల నివారణ మందుల వాడకాన్ని సగానికి సగం తగ్గించుకోవచ్చు. తద్వారా వాటిపై పెట్టే ఖర్చు కూడా తగ్గుతుంది. అంతేకాదు.. నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చు. విత్తనశుద్ధి తప్పనిసరి. ఈ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే చీడపీడల ఉధృతి పెరిగి పంట నష్టపోవాల్సి వస్తుంది. వరి వేసేవారు కిలో విత్తనాలకు 2.5 గ్రాముల చొప్పున కార్బండజిమ్ పట్టించి విత్తనశుద్ధి చేసుకోవాలి. దీంతో తొలిదశలో 30రోజుల వరకు మొక్కలకు ఎలాంటి తెగుళ్లు సోకవు. వేరుశెనగ వంటి విత్తనాలను శుద్ధి చేసేటప్పుడు విత్తనం పైపొర పోకుండా చూసుకోవాలి. విత్తనశుద్ధి, తెగుళ్ల నివారణకు మాత్రమే కాకుండా కొంత వరకూ గింజల్లోని నిద్రావస్థను తొలగించడానికి కూడా ఉపయోగపడుతుంది.

వేసవి దుక్కులతో ప్రయోజనాలెన్నో..



పంట ఏదైనా కలుపు నివారణ, సస్యరక్షణ చర్యల్ని సకాలంలో చేపట్టాలి. తొలిక నేలల్లో వేసవి దుక్కులు దున్నుకుంటే కలుపు మొక్కల బెడద ఉండదు. దీంతో పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి. విత్తనాలు మొలకెత్తిన నెల లోపు కలుపు తీయాలి. పంట మొక్కలు బాగా ఎదిగిన తర్వాత కలుపు మొక్కలు మొలిచినా ఇబ్బందేమీ ఉండదు. ప్రధాన పంటలో నత్రజనిని స్థిరీకరించే పెసర, మినుము, కంది, అలసంద తదితర పప్పు జాతి పైర్లను అంతరపంటలుగా సాగు చేస్తే రెండు పంటల్లోనూ మంచి దిగుబడులు పొందవచ్చు.

సేంద్రియ ఎరువులే మేలు

రైతులు రసాయన ఎరువులకు బదులు సేంద్రియ ఎరువులను ఎక్కువగా వాడితే ఎన్నో ప్రయోజనాలున్నాయి. సేంద్రియ ఎరువుల వాడకంతో సూక్ష్మధాతు లోపాల్ని నివారించవచ్చు. భూమి సారవంతమవుతుంది. నేల గుల్లబారి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. మొక్కల వేర్లకు గాలి, నీరు బాగా అందుతాయి. సేంద్రియ ఎరువులైన కంపోస్ట్ ఎరువు, పశువులు, మేకల, గొర్రెలు, కోళ్ల ఎరువుతో పాటు జనుము, జీలుగ, పిల్లిపెసర లాంటి పచ్చిరొట్ట, వేపపిండి, వేరుశెనగ చెక్క వాడితే దిగుబడులు పెరుగుతాయి. రసాయన ఎరువులపై పెట్టే ఖర్చును గణనీయంగా తగ్గించకోవచ్చు. ఒక వేళ రసాయనిక ఎరువులు వాడాల్సి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎరువులను పైపాటుగా వేసే ముందు పొలం నుంచి నీటిని పూర్తిగా తీసేయాలి. ఆ తర్వాత యూరియా లాంటి ఎరువు వేసి రెండు రోజుల తర్వాత తిరిగి నీరు పెట్టాలి. దీంతో ఎరువు వినియోగ సామర్థ్యం పెరుగుతుంది. యూరియా వేసిన ప్రతీసారి ఐదు కిలోల యూరియాకు కిలో వేపపిండి చొప్పున కలిపి వేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. వరి నాట్లు పూర్తయిన 20 రోజుల తర్వాత ఎలాంటి కాంప్లెక్స్ ఎరువులు వేయకూడదు. ఎకరం వరి పొలానికి సిఫార్సు చేసిన ఎరువుల్లో ప్రధాన సూక్ష్మ పోషకాలైన నత్రజని 32 కిలోలు, భాస్వరం 16 కిలోలు, పొటాష్ 12 కిలోలు ఉండేలా చూసుకోవాలి.

విద్యాశాఖ రిటైర్డ్ డైరెక్టర్ మృతి



జయంత్ (ఫైల్)

జన్నారం: మండలంలోని కామన్‌పల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మునిగెల జయంత్ (70) అనారోగ్యంతో మృతి చెందారు. హైదరాబాద్‌లో నివాసముంటున్న ఆయన గురువారం గుండెపోటుతో మరణించారు. శుక్రవారం ఆయన అంత్యక్రియలు కామన్‌పల్లిలో నిర్వహించారు. జయంత్ వివిధ రాష్ట్రాల్లో శాస్త్రవేత్తగా, కలెక్టర్‌గా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా, ప్రాథమిక విద్యాశాఖ డైరెక్టర్‌గా పని చేశారు. కేంద్ర ఆర్థిక సలహాదారుగా కూడా విధులు నిర్వర్తించారు. జయంత్‌కు భార్య, ఇద్దరు కుమారులున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని ఆదిలాబాద్ ఎక్స్ రోడ్డు సమీపంలో శుక్రవారం సాయంత్రం బైక్, ట్రాలీ ఢీకొన్న ప్రమాదంలో పట్టణంలోని రాజంపేట కాలనీకి చెందిన బోయిరె దిలీప్ (30) అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన దిలీప్ ద్విచక్ర వాహనంపై ఆసిఫాబాద్ నుంచి వాంకిడి వైపు వెళ్తున్నాడు. ఆదిలాబాద్ ఎక్స్ రోడ్డు సమీపంలో ఆర్టీసీ బస్సును ఓవర్‌టేక్ చేస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రాలీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దిలీప్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని ఎస్సై పరిశీలించి పంచనామా నిర్వహించారు. మృతుడి సోదరుడు లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

పెద్దగుడిపేటకు రోడ్డు నిర్మించాలి

భీమిని: మండలంలోని పెద్దగుడిపేట గ్రామంలో రోడ్డు నిర్మించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు గ్రామస్తులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలం మొదలైందంటే గ్రామానికి రావాలంటే బురదగా మారుతోందని తెలిపారు. ప్రజలు, విద్యార్థులు గర్భిణులు ఇక్కట్లు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108 వాహనం రాలేని పరిస్థితి ఉందని తెలిపారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించి తమ కష్టాలు తీర్చాలని వారు ఎమ్మెల్యే చిన్నయ్యను కోరారు.

రాష్ట్ర స్థాయిలోనూ సత్తా చాటుతాం

- సీఎం కప్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారుల ధీమా
- ఈ నెల 28నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి పోటీలు

సీఎం కప్ క్రీడాపోటీల్లో మండల, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారుల అభిప్రాయాలు వారి మాటల్లోనే..

కప్ సొంతం చేసుకుంటా



కోటపల్లి: నేను మంచిర్యాలలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి హైజంప్ పోటీలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉంది. ఇటీవల వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్న. సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని కప్ సొంతం చేసుకుంటా. – కొత్తూరి ప్రణయ్, నక్కలపల్లి

చాలా సంతోషంగా ఉంది



చెన్నూర్‌రూరల్: మా పాఠశాలలో చదువుతో పాటు క్రీడలు నేర్పిస్తున్నారు. వాలీబాల్‌లో మాకు మంచి శిక్షణ ఇస్తున్నారు. సీఎం కప్ పోటీల్లో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. – వైష్ణవి, అస్నాద

శిక్షణ సద్వినియోగం చేసుకుని ప్రతిభ కనబరిచిన



సీఎం కప్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. మా పాఠశాలలో ప్రతీరోజు వాలీబాల్, ఖోఖో తదితర క్రీడల్లో మంచి శిక్షణ ఇస్తున్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయికి ఎంపికైన. జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఉంది. – అనూష, అస్నాద

కోచింగ్ ఇస్తూ పోటీలకు..



మంచిర్యాలటౌన్: నేను 15 ఏళ్లుగా బాక్సింగ్‌లో శిక్షణ పొందుతూ పలువురికి శిక్షణ ఇస్తున్న. ఇటీవల జరిగిన సీఎం కప్ పోటీల్లో జిల్లా నుంచి 46 నుంచి 38 కిలోల వెయిట్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన. గతంలో గోల్డ్‌మెడల్స్ సాధించా. 2018లో స్పోర్ట్స్ కోచింగ్ సర్టిఫికెట్‌ను పొంది పలువురికి శిక్షణ ఇస్తున్న. – చిలువేరు రాజేశ్, హమాలీవాడ, మంచిర్యాల

బాక్సింగ్‌పై ఇష్టంతో...



మంచిర్యాలటౌన్: మంచిర్యాలలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ సెకండియర్ చదువుతున్న. ఏడాదిన్నరగా గురువు రాజేశ్ వద్ద బాక్సింగ్‌లో శిక్షణ పొందుతున్న. 2022లో జూనియర్ స్టేట్‌లో పాల్గొన్న. ప్రస్తుతం సీఎం కప్ పోటీల్లో జిల్లాస్థాయిలో రాణించి 57–60 కిలోల వెయిట్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన. – పీ నితిన్, ఇంటర్ విద్యార్థి, రాజీవ్‌నగర్, మంచిర్యాల

హాస్టల్‌లో ఉండి చదువుతూ..



మంచిర్యాలటౌన్: మాది చెన్నూర్. ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న. బాక్సింగ్‌లో ఆరునెలలుగా శిక్షణ పొందుతున్న. సీఎం కప్ జిల్లాస్థాయి పోటీల్లో 51–54 కేజీల వెయిట్‌లో గోల్డ్‌మెడల్ సాధించా. ప్రస్తుతం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన. – డీ రవి, ఇంటర్ విద్యార్థి, మంచిర్యాల

స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధిస్తా



వేమనపల్లి: సీఎం కప్‌తో మారుమూల గ్రామాల క్రీడాకారులకు ప్రతిభ నిరూపించుకునే అవకాశం దక్కింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి కప్ గెలుచుకుంటా. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధిస్తా. – భీమరాజుల బక్కక్క, కేతన్‌పల్లి

రాష్ట్ర స్థాయిలోనూ సత్తా చాటుతా..



ఆసిఫాబాద్‌రూరల్: ఇటీవల జరిగిన జిల్లాస్థాయి సీఎం కప్ ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొన్న. ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ సత్తా చాటుతా.. – ప్రియ రాయి, ఇనగాం

చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టం



వేమనపల్లి: పీఈటీ మల్లేశ్ సార్ ప్రోత్సాహంతో క్రీడల్లో రాణిస్తున్న. రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభకనబరిచిన. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తా. ఎస్సై ఉద్యోగం సాధించడం నా జీవిత లక్ష్యం. – వశాక శ్రావణి, గొర్లపల్లి

ఆర్మీలో జాబ్ కొడ్తా




వేమనపల్లి: ఆర్మీలో ఉద్యోగమే లక్ష్యంగా క్రీడల్లో రాణిస్తున్న. రాష్ట్ర, జిల్లా స్థాయిలో కబడ్డీ ఆటల్లో ఎన్నోసార్లు ప్రతిభకనబర్చా. స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగం సాధిస్తా. ఇలాంటి పోటీలు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్న. – రామగిరి అనిల్, వేమనపల్లి

రాష్ట్ర స్థాయిలో గెలవాలనుంది



ఆసిఫాబాద్‌రూరల్: సీఎం కప్ హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన. రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో గెలిచి జిల్లాకు గుర్తింపు తెస్తా. – చౌహాన్ మౌనిక, అనర్‌పల్లి, జైనూర్

ప్రతిభ కనబరుస్తా



వేమనపల్లి: చిన్నతనం నుంచి కబడ్డీ, ఇతర క్రీడలంటే చాలా ఆసక్తి. జిల్లా స్థాయిలో ఆటల్లో రాణించిన. రాష్ట్ర స్థాయిలో ప్రతిభకనబరుస్తా. వీటితో పాటు ఉద్యోగ సాధనే లక్ష్యంగా కఠోరమైన శిక్షణ తీసుకుంటున్న. – మంజుల, గొర్లపల్లి

ఆటో బోల్తా పడి ఒకరి మృతి

కాసిపేట: ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందారు. ఎస్సై గంగారాం తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న ధర్మారానికి చెందిన అంకూస్ (57), మరో నలుగురు ఆకెనపల్లికి చెందిన కామెర రాజబాబు ఆటోలో ప్రయాణిస్తున్నారు. డ్రైవర్ అతివేగంగా నడపడంతో ఆటో బోల్తా పడింది. నలుగురికి స్వల్ప గాయాలు కాగా, తీవ్రంగా గాయపడ్డ అంకూస్‌ను మంచిర్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి మనుమడు షేక్ ఆరిఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీహెచ్‌పీలో బీఎంఎస్ ధర్నా

శ్రీరాంపూర్: సమస్యలు పరిష్కరించాలని బీఎంఎస్ నాయకులు సీహెచ్‌పీ వద్ద శుక్రవారం ధర్నా చేశారు. అనంతరం 17 డిమాండ్లు నెరవేర్చాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం రమేశ్ మాట్లాడారు. కొత్తగా ఏర్పాటు చేసిన ప్లాంట్‌లో రక్షణ, పర్యావరణ నిబంధనలు పాటించాలని, దుమ్ము లేవకుండా డస్ట్ సపరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ట్రేడ్స్‌మెన్లకు ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని, వేబ్రిడ్జిల వద్ద పని చేసే క్లర్కులకు పని భారం తగ్గించాలని, ఏసీ సౌకర్యం కల్పించాలన్నారు. సీహెచ్‌పీలో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న డీజీఎంను వెంటనే బదిలీ చేయాలని, క్యాంటీన్ సౌకర్యం మెరుగుపరచాలని కోరారు. కార్మికులు, కార్మిక సంఘం నాయకులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. కార్మికులకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కాదాసి భీమయ్య, రాజేశ్, జోగుల ప్రభాకర్, ఎం.సురేశ్, పంచర్ల నగేశ్, తవటం భాస్కర్, పిట్ సెక్రటరీ జాడి ఈశ్వర్ పాల్గొన్నారు.

అనాథకు ఇల్లు కట్టి.. పెళ్లి చేశారు

- మానవత్వం చాటిన కవ్వాల్ గీత కార్మికులు



నిర్మించిన ఇంటి వద్ద వధూవరులు

జన్నారం: ఇల్లు నిర్మించి, పెండ్లి చేసి అనాథను గ్రామస్తులు అక్కున చేర్చుకున్నారు. వివరాలు.. మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన బూరుగు సాయికుమార్ అనే యువకుడి తల్లిదండ్రులు అతడి చిన్నతనంలోనే మృతి చెందారు. దీంతో నానమ్మ ఎల్లవ్వ వద్ద పెరిగాడు. గతేడాది ఎల్లవ్వ కూడా మృతి చెందింది. దీంతో సాయికుమార్ అనాథ అయ్యాడు. పూరిగుడిసెలో ఉంటూ కూలీ పనులకు వెళ్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాంకు చెందిన అశ్విని అనే యువతిని ఇష్టపడి పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. సాయికుమార్‌కు ఇల్లు లేకపోవడంతో యువతి కుటుంబీకులు పెళ్లికి నిరాకరించారు. విషయం తెలుసుకున్న కవ్వాల్ గౌడ సంఘం ఉపాధ్యక్షుడు మెరుగు బాలయ్య, తోటి సంఘం నాయకులు, యువకులతో కలిసి ఇంటిని నిర్మించి ఇచ్చారు. యువతి కుటుంబీకులను పెళ్లికి ఒప్పించారు. పలువురు దాతల సాయంతో శుక్రవారం కవ్వాల్ శ్రీనర్సింహస్వామి ఆలయంలో వివాహం జరిపించారు. అనాథ యువకుడికి అండగా నిలిచిన గౌడసంఘం నాయకులు ఇల్లు కట్టి, పెళ్లి చేసి మానవత్వం చాటుకున్నారు. మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం మండలాధ్యక్షుడు మూల భాస్కర్‌గౌడ్, నాయకులు వొల్లాల నర్సగౌడ్, సతీశ్‌గౌడ్, పాడేటి రమేశ్‌గౌడ్, రంగు వెంకటేశ్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, సత్యగౌడ్, ఎల్లగౌడ్, అనిల్ గౌడ్ తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.

'కాంట్రాక్ట్ కార్మికులకు మేలు'

శ్రీరాంపూర్: ఈ నెల 19, 20 తేదీల్లో జరిగిన 11వ వేతన ఒప్పందంలో కాంట్రాక్ట్ కార్మికులకు మేలు జరిగేలా ఒప్పందం జరిగిందని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం సీసీసీలోని జీఎస్ఎల్ఆర్ కార్యాలయం వద్ద కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం ఏర్పాటు చేసి ఒప్పందాలను వివరించారు. హైపవర్ వేతనాలు చెల్లించేలా ఒప్పందం జరిగిందన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని చేసుకున్న ఒప్పందం మూలంగా బోనస్, జీఎంపీఎఫ్, ఆస్పత్రి సౌకర్యం తదితర చట్టబద్ధ హక్కులు రాబోతున్నాయన్నారు. కొందరు వేతన ఒప్పందంపై అవగాహన లేక జాతీయ సంఘాలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. వేజ్‌బోర్డ్ సభ్యుడు, ఏఐటీయూసీ నాయకుడు వీ సీతారామయ్య ఎంతో ముందుచూపుతో కాంట్రాక్ట్ కార్మికులకు మేలు కలిగేలా ఒప్పందం చేసుకున్నారని వివరించారు. అనంతరం జూన్ 4న సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. యూనియన్ మండల కార్యదర్శి దొడ్డిపట్ల రవీందర్, నాయకులు తిరుపతి, గణేశ్, హరీశ్, నాగరాజు, నరేశ్, మహేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

కళాశాలకు వెళ్తున్నానని కాటికి..

- రైలు నుంచి జారిపడి విద్యార్థి మృతి



రోహిత్ (ఫైల్)

బెల్లంపల్లి(తాండూర్): రైలు నుంచి జారిపడి విద్యార్థి దుర్మరణం చెందాడు. వివరాలు.. తాండూర్ మండలం తంగళ్లపల్లి గ్రామానికి చెందిన ఆవిడపు లచ్చయ్య–లక్ష్మి దంపతుల చిన్న కుమారుడు రోహిత్ (19) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున రోహిత్ హైదరాబాద్‌కు వెళ్లడానికి రేచినీరోడ్ రైల్వేస్టేషన్‌లో భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైలెక్కాడు. పెద్దపల్లి జిల్లా కూనారం రైల్వే గేట్ వద్దకు రైలు వెళ్తున్న సమయంలో ఓ మహిళ తనసీటు వద్దకు వచ్చి నిలబడగా తన సీటు ఆమెకిచ్చాడు. బోగి చివరికి వెళ్లి తలుపు వద్ద నిలబడ్డాడు. అక్కడ నీరు నిలిచి ఉండగా కాలు జారి ప్రమాదవశాత్తు రైలు నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. చదువు కోసం హైదరాబాద్‌కు వెళ్తున్న కొడుకు ప్రమాదవశాత్తు మృతి చెందగా తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

రేపల్లెవాడ శివారులో మరొకరు..

తాండూర్ మండలం రేపల్లెవాడ శివారు ప్రాంతంలో గుర్తు తెలియని రైలు నుంచి జారిపడి మహారాష్ట్రలోని చంద్రపూర్‌కు చెందిన రతన్ మైనయ్య (37) దుర్మరణం చెందాడు. రైలులో ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. రెండు రైల్వే ప్రమాద ఘటనలపై ఆయా ప్రాంతాల రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.